పయ్యావుల కేశవ్‌కు బుద్ధి చెప్పండి

- ఓట్లేసి గెలిపిస్తే ఏనాడైనా ప్రజాసమస్యలు పట్టించుకున్నాడా?
- మిరప పంటకు నీరు ఇస్తామంటే అడ్డుకున్న ద్రోహి
- నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి





గడేకల్లులో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వకు స్వాగతం పలుకుతున్న మహిళలు



గడేకల్లులో బహిరంగ సభకు హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

విడపనకల్లు: పయ్యావుల కేశవ్‌ను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించినా ఏనాడైనా ప్రజా సమస్యలు పట్టించుకున్నాడా..? ఓట్లేసి గెలిపిస్తే ప్రజలను పట్టించుకోకుండా నగరాలకు మకాం మార్చిన పచ్చి మోసగాడు అని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి నిప్పులు చెరిగారు. మంగళవారం గడేకల్లు, కడదరబెంచి, ఎస్.తిమ్మాపురం గ్రామాల్లో విశ్వేశ్వరరెడ్డి ఇంటింటికీ విశ్వన్న ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచు కురుబ ధనలక్ష్మి, కురుబ దేవారాజు, వైస్ సర్పంచు చెన్నారెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, లాయర్ శ్రీనివాసులు, శివారెడ్డి, రవిరెడ్డి, పెన్నారెడ్డి తదితరులతో కలిసి విశ్వకు ఘన స్వాగతం పలికారు. ముందుగా యల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో వీధుల గుండా రోడ్డు షో నిర్వహించారు. ఎస్.తిమ్మాపురంలోనూ ఫ్యాను గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. గడేకల్లులో ప్రచారానికి వచ్చిన విశ్వకు ఎంపీపీ కరణం పుష్పావతి, కరణం భీంరెడ్డి, సర్పంచు సుశీల, ఎంపీటీసీ ఓబులేసు, ఉమాశంకర్, బీసీ సెల్ నాయకులు హంపయ్య, సురేష్‌యాదవ్, ప్రసాదు, హేమంత్, సునీల్ రెడ్డి, అశోక్‌రెడ్డి, మాల్యాం హనుమంతు, తిక్కన్న స్వాగతం పలికారు. భీమలింగేశ్వ స్వామి ఆలయంలో విశ్వేశ్వరరెడ్డి పూజలు చేశారు.

పదవి అడ్డుపెట్టుకొని కేశవ్ అక్రమార్జన..

అనంతరం మెయిన్ బజారులో బహిరంగ సభలో విశ్వేశ్వరరెడ్డి మాట్లాడారు. పయ్యావుల కేశవ్ స్వార్థం కోసం ఎమ్మెల్యే పదవిని అడ్డు పెట్టుకొని, ఆస్తులు కూడబెట్టుకున్నాడన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమం ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కేశవ్ రాజకీయంగా ఎదగడానికి కారణ మైన ప్రజల సమస్యలు ఏనాడూ పట్టించుకోలేదన్నారు. కార్యకర్తలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రజల రక్తాన్ని తాగిన నరహంతకుడు కేశవ్ అని మండిపడ్డారు. అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల కష్ట సుఖాల్లో తాను పాలుపంచుకున్నానన్నారు. 67వ జాతీయ రహదారి కాంట్రాక్టర్‌ను బెదిరించి రూ.50 కోట్లు తీసుకున్నాడని విమర్శించారు. నీరు- చెట్టు పేరుతో విడపనకల్లు మండలంలో ఆర్.కొట్టాల, జనార్దనపల్లి, వేల్పుమడుగు, పాల్తూరు, తదితర గ్రామాల్లో రూ.వందల కోట్లు తెలుగు తమ్ముళ్లు, కేశవ్ కాసేశారన్నారు.

అధికారంలో లేకపోయినా అభివృద్ధికి కృషి ..

తాను అధికారంలో లేకపోయినా నియోజకవర్గ అభివృద్ధికి నాలుగేళ్లలో ఎంతో కృషి చేశానని, జరిగిన అభివృద్ధిపై రికార్డులతో సహా చర్చకు వస్తాను.. నువ్వు వస్తావా? అని విశ్వేశ్వరరెడ్డి సవాల్ విసిరారు. జనంలోకి తానొక్కడినే ధైర్యంగా వస్తాను.. నీవు కూడా అనుచరులు లేకుండా జనంలోకి రాగలవా?.. అభివృద్ధిపై ప్రజల మధ్యలోనే చర్చిద్దామని కేశవ్‌కు సవాల్ విసిరారు. అభివృద్ధి అంటేనే జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. జగన్ చేపట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు రాష్ట్రంలో బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఒక్క గడేకల్లు సచివాలయంలో రూ. 55 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. హంద్రీనీవా నీరును జీబీసీకి తరలించి మిరప రైతులను ఇస్తే ఓర్చుకోలేని కేశవ్‌కు రైతులు బుద్ధి చెప్పాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీటీసీ హనుమంతు, వైఎస్సార్‌సీపీ బీసీ జిల్లా అధ్యక్షులు సీపీ వీరన్న, నాయకుల జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, కరణం భీంరెడ్డి, ఉమాశంకర్, కురుబ రమేష్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు సుంకన్న, సురేష్ యాదవ్, హంపయ్య, మాజీ ఎంపీటీసీ ప్రసాదు, తాసి రామాంజినే యులు, కేశన్న, మస్తాన్, భీంరావ్, మనో విశ్వాస్ రెడ్డి, ప్రసాదురెడ్డి, సర్పంచు రామాంజిన రెడ్డి, రాము రెడ్డి, కురుబ మహేశ్, జగదీష్‌రెడ్డి, ఎంపీటీసీ తిమ్మారాజు, హనుమంతు యాదవ్, ఉచ్చారెడ్డి, ధనుంజయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మల్లేశ్వరస్వామికి విశ్వేశ్వరరెడ్డి పూజలు

ఉరవకొండ: పట్టణంలోని మల్లేశ్వరస్వామి రథోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామి ఉత్సవమూర్తిని రథోత్సవంలో కొలువుతీర్చి ముందుకు లాగారు. మల్లేశ్వరస్వామికి విశ్వేశ్వరరెడ్డి పూజలు నిర్వహించారు. రాకెట్ల గ్రామంలో వెలసిన సుంకలమ్మ రథోత్సవం నిర్వహించారు.

నేడు విశ్వేశ్వరరెడ్డి ఎన్నికల ప్రచారం

విడపనకల్లు: మండంలోని హంచనహాల్, డొనేకల్లు, ఆర్.కొట్టాల గ్రామాల్లో బుధవారం 3 గంటలకు ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ ఇంటింటికీ విశ్వన్న కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కరణం పుష్పావతి, జేసీఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ బసన్న, జెడ్పీటీసీ హనుమంతు మంగళవారం తెలిపారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలో బుధవారం ఉదయం 9 గంటలకు ఇంటింటికీ మన విశ్వన్న కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం ఉంటుంది. ఈమేరకు మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, సర్పంచు మోనాలిసా తెలిపారు.

క్లుప్తంగా

రేపు మెట్టు నామినేషన్



మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: రాయదుర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సార్వత్రిక సమరానికి 'సిద్ధం' అయ్యారు. ఈ ఎన్నికల్లో భారీ విజయం సాధించి, చరిత్ర లిఖించేందుకు సన్నద్ధమవుతున్నారు. నిగర్విగా పేరున్న మెట్టు గోవిందరెడ్డి ఈ నెల 25న నామినేషన్ దాఖలు చేయనున్నారు. అట్టహాసంగా నిర్వహించేందుకు బారీగా ఏర్పాట్లు చేపట్టారు. మెట్టు తనయుడు మెట్టు విశ్వనాథ్‌రెడ్డి తో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కసరత్తు చేశారు. 25న ఉదయం 9 గంటలకే శాంతినగర్‌లోని వైఎస్సార్ విగ్రహం నుంచి స్థానిక రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వరకు వేలాది మందితో ర్యాలీ చేయనున్నారు.

నా భర్తకు ఒక్క అవకాశం ఇవ్వండి



17వ వార్డులో ప్రచారం చేస్తున్న మెట్టు యశోదమ్మ

రాయదుర్గంటౌన్: జగనన్న ఆశీస్సులతో వైఎస్సార్ సీపీ రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన నా భర్తకు ఒక్క అవకాశం ఇస్తే ప్రతి పేద కుటుంబానికీ తోడుగా ఉంటారని అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం పట్టణంలోని 17వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వార్డు కౌన్సిలర్ తాశ సాబిరా బీ, వార్డు ఇన్‌చార్జ్ బషీర్ అహ్మద్, పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ పర్యటించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, మరోసారి వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గౌని లావణ్య, శ్రీలక్ష్మీ, వార్డు ఇన్‌చార్జ్‌లు గంగాధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘన

బొమ్మనహాళ్: టీడీపీ మహిళా విభాగం నాయకురాలు పతకమూరి ఆశారాణి మంగళవారం యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు. బొమ్మనహాళ్‌లోని వెంకటేశ్వరస్వామి, శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయాల్లోకి చొరబడి భక్తులు, ఆర్యవైశ్యులను ప్రలోభాలకు గురి చేస్తూ ప్రచారం చేశారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన టీడీపీ వారిపై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మచ్చన్న, నాయకులు తెలిపారు.

ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి



మాట్లాడుతున్న డీపీఎంఓ రవిశంకర్, నోడల్ ఆఫీసర్ సుజాత

రాయదుర్గంటౌన్: మండువేసవిలో గర్భిణులు, వృద్ధులు,చిన్నారులు ఆరోగ్యజాగ్రత్తలు పాటించాలని జిల్లా డీపీఎంఓ డాక్టర్ రవిశంకర్, నోడల్ ఆఫీసర్ సుజాత సూచించారు. మంగళవారం మండలంలోని ఆవులదట్ల పీహెచ్‌సీతోపాటు పట్టణంలోని రెండు అర్బన్ హెల్త్ సెంటర్లను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యులు, హెల్త్ సెక్రటరీలు, ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించారు. వైద్యులు మానిటరింగ్ ఆఫీసర్ సందేశ్‌కుమార్, వైద్యులు మాధవ్‌మోహన్‌కుమార్, అజహర్‌ఖాన్, జశ్వంత్, రమేష్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఎంపీడీఓ సుబ్బరాజు, ఎంఈఓ మల్లారెడ్డి, ఈఓఆర్‌డీ మాదవరెడ్డి స్థానిక అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన 197, 198, 189, 191 నంబర్లు కలిగిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో రూట్ ఆఫీసర్ శివారెడ్డి, సెక్టోరియల్ అధికారి పృధ్వీసాగర్, ఎస్ఐ శివ, వీఆర్ఓ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు తలారి రంగయ్య నామినేషన్



కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తలారి రంగయ్య బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలోని మండలాల పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ చేయనున్నారు. సరోజా కాపౌండ్‌లోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం (ఎమ్మెల్యే నివాసం) నుంచి భారీ ర్యాలీ ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుంది. అక్కడి నుంచి జమ్మిచెట్టు వద్ద ప్రత్యేక పూజలనంతరం ర్యాలీగా వాల్మీకి సర్కిల్, గాంధీ చౌక్, టీ సర్కిల్, అంబేడ్కర్ సర్కిల్ మీదుగా ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుంటారు. వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అభ్యర్థి తలారి రంగయ్య పిలుపునిచ్చారు.

వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు..

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య నామినేషన్‌కు తరలివచ్చే పార్టీ శ్రేణుల వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక స్థలాలు కేటాయించారు. శెట్టూరు, కుందుర్పి, కంబదూరు, బ్రహ్మసముద్రం మండలాల నుండి వచ్చే వాహనాలు కంబదూరు రోడ్డులోని పెట్రోల్ బంక్, టమాటా మండీల మీదుగా వచ్చి పార్టీ కార్యాలయం (సరోజా కాంపౌండ్)లో పార్కింగ్ చేయాలి. కళ్యాణదుర్గం రూరల్ మండల నుంచి వచ్చే వాహనాలు రింగ్ రోడ్డు మీదుగా వచ్చే వారు ధర్మవరం రోడ్డులోని గ్యాస్ గోడౌన్ వద్ద నుంచి పార్టీ కార్యాలయానికి చేరుకోవాలి.

కంబదూరు: ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య నామినేషన్‌కు బుధవారం పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని మండల కన్వీనర్ బాలరాజు యాదవ్ కోరారు. కళ్యాణదుర్గంలో ఉదయం 11 గంటలకు నామినేషన్ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

గుమ్మఘట్టలో టీడీపీకి బిగ్‌షాక్



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి



భక్తులతో కలిసి రథాన్ని లాగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: గుమ్మఘట్టలో టీడీపీకి బిగ్‌షాక్ తగిలింది. రాయదుర్గం మాజీ శాసనసభ్యులు కురుబ చన్నప్ప తనయుడు, టీడీపీ ముఖ్య నాయకుడు కురుబ కృష్ణ మీన, కురుబ రుద్రముని, బీటీపీ కురుబ రామకృష్ణతో పాటు మరో వంద మంది అనుచరులతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో మంగళవారం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి విలేకరులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే తనయుడితో పాటు మరో ఇద్దరు టీడీపీ నాయకులు, వారి అనుచరులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకోవడం సంతోషానిచ్చిందన్నారు. జిల్లాలో కురుబల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ పెద్దపీట వేశారన్నారు. మంత్రితో పాటు ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కిందన్నారు. టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసుల వ్యవహారశైలి నచ్చక చాలా మంది ఆ పార్టీని వీడి స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలోకి చేరుతున్నారన్నారు. బీసీల సంక్షేమానికి కృషి చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబు ఓవైపు చెప్తూనే మరోవైపు అణచివేత ధోరణి అవలంబిస్తున్నారన్నారు. కాలవ శ్రీనివాసులులాగా తాను రాయదుర్గానికి వలస రాలేదని, ఓడిపోతే కాలవ అనంతపురానికి పారిపోతాడని, తాను ఎప్పటికీ మీ వాడినేనన్నారు. తనను బెంగళూరుకు పార్సిల్ చేస్తాననే దమ్ము అతనికి లేదని హెచ్చరించారు. టీడీపీకి ఇవే ఆఖరి ఎన్నికలన్నారు. ఆ పార్టీని, కాలవను రాయదుర్గం ప్రజలు విశ్వశించలేదన్నారు.

టీడీపీలో సముచిత స్థానం లేదు..

అనంతరం పార్టీలో చేరిన కృష్ణమీన, రుద్రముని, రామకృష్ణ మాట్లాడారు. టీడీపీలో బీసీలకు సముచిత స్థానం లేదన్నారు. కష్టపడి పనిచేసే వారికి ఆ పార్టీలో గుర్తింపు లేదన్నారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు కురుబల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. దీంతో స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరి, మెట్టుగోవిందరెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గౌని కాంతారెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, నాయకులు ఆర్డీ కాంతారెడ్డి, గోనబావి ప్రతాప్‌రెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, కురుబ సంఘం తాలూక అధ్యక్షులు గురుమల రాజు, మండల అధ్యక్షులు గోనబావి రామాంజనేయులు, గుమ్మఘట్ట మాజీ సర్పంచ్ చిత్రశేఖరప్ప, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ ఎంద్రకాయల వన్నూరప్ప, ఎంపీటీసీ వడ్డే గోవిందు, కురుబ శ్రీధర్, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, వన్నూర్‌స్వామి, ఆర్ఎంపీ ఖాజ, రాఘవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉమామహేశ్వర స్వామి రథోత్సవం

రాయదుర్గం రూరల్: మండలంలోని చదంలో ఉమామహేశ్వర స్వామి రథోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి హాజరై ఆలయంలో పూజలు నిర్వహించారు. సర్పంచ్ వెంకటేశులు, ప్రభాకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, విజయ్ రెడ్డి, మర్రిస్వామి రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, నాగలాపురం అంజిరెడ్డి, విరుపాక్షరెడ్డి, సీతారామరెడ్డి, పాలప్ప, పక్కీరప్ప, వన్నూరప్ప, ఉమేష్ , నీలకంఠారెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు విజయ సంకల్ప ప్రచార యాత్ర

బొమ్మనహాళ్: మండలంలోని గొల్లలదొడ్డి, నరసాపురం, యలగలవంక, గుండ్లపల్లి గ్రామాల్లో బుధవారం వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయ సంకల్పయాత్ర ఉంటుందని మండల కన్వీనర్ మచ్చన్న, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దన్న, జెడ్పీటీసీ మమత ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

8 క్వింటాళ్ల మిరపకు నిప్పు

కుందుర్పి: మండలంలోని నాగేపల్లిలో మంగళవారం తెల్లవారు జామున నాగప్ప అనే రైతుకు చెందిన 8 క్వింటాళ్ల మిరపకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. బాధితుడు పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశాడు. దాదాపు రూ. 2లక్షలు నష్టపోయినట్లు బాధిత రైతు కన్నీరుమున్నీరయ్యాడు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోండి

రాయదుర్గం రూరల్: మండలంలోని వేపరాల గ్రామ ఉపాధి కూలీలకు మే 13న జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగంపై మంగళవారం అవగాహన కల్పించనట్లు వైకేపీ ఏపీఎం, నోడల్ ఆఫీసర్ జయచంద్ర తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ , మేట్లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

ఉపాధి పనుల పరిశీలన

బొమ్మనహాళ్: మండలంలోని పలు గ్రామాల్లో చేస్తున్న ఉపాధి పనులను ఎంపీడీఓ సుబ్బరాజు, ఏపీఓ సూర్యప్రకాశ్ మంగళవారం పరిశీలించారు. దుద్దేకుంట, గంగవరం గ్రామాల్లో చేస్తున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూలీలు ఉదయం నుంచి 10.30 గంటల వరకు మాత్రమే పనులు చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీఏలు నాగేంద్రప్ప, విజయ్, అరవింద్, ఎఫ్ఏలు వినోద్, మహేంద్ర, మురళి తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపురమ్మ ఆలయానికి విరాళం

గుమ్మఘట్ట: మండలంలోని బేలోడులోని కొల్లాపురమ్మ ఆలయ నిర్మాణానికి విశ్రాంత లాయర్ అనంతరామాచార్యులు ఆయన కుమారుడు శ్రీనాథ్ రూ.1,10,000 విరాళం అందించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బేలోడు రామాంజనేయులు, సర్పంచ్ ఉమేష్‌రెడ్డి, వైస్ సర్పంచ్ రామాంజనేయులు, ఎర్రిస్వామి, ఖాసిం, బొమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈమెకు హోమ్ ఓటింగ్ వర్తించదా?

కణేకల్లు: అధికారులకు సరైన అవగాహన లేకపోవడంతో చాలా మంది హోమ్ ఓటింగ్ అవకాశాన్ని కోల్పోవాల్సి వస్తోంది. నడవలేక మంచానికే పరిమితమైన వారు, తీవ్ర అనారోగ్యంతో ఉన్న వారికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అధికారులు హోమ్ ఓటింగ్ అవకాశం కల్పించాల్సి ఉంది. మండలంలోని సొల్లాపురానికి చెందిన అమీనాబీ కేన్సర్‌తో బాధపడుతోంది. ఆక్సిజన్ సిలిండర్ ద్వారా శ్వాస తీసుకుంటోంది. హోమ్ ఓటింగ్ అడిగితే ఎవ్వరూ పట్టించుకోవడం లేదని ఆమె భర్త వన్నూరుస్వామి తెలిపారు. కలెక్టర్ స్పందించి మంచానికి పరిమితమైన వారికి హోమ్ ఓటింగ్ కల్పించాలని ఆయన కోరుతున్నారు.

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు





ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో పార్టీలోకి చేరుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం: కుందుర్పి మండలం బోదపల్లికి చెందిన 10 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. సోమవారం రాత్రి స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో బోదపల్లికి చెందిన చిన్న మారెన్న, రామాంజనేయులు, భీమన్న, చాకలి రాజప్ప, సురేష్, పాతన్న, ఓబుళపతి, భాస్కర్, గోవిందు, సీకే మూర్తి టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరారు.

వెంకటంపల్లిలో కాంగ్రెస్ నుంచి..: కంబదూరు మండలం పి.వెంకటంపల్లికి చెందిన సుమారు 15 కుటుంబాలు కాంగ్రెస్‌ను వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. గతంలో మూడు సార్లు సర్పంచుగా ఎన్నికైన గార నరసింహప్పతో పాటు గార నరసింహులు, గార లక్ష్మన్నలకు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

వైఎస్సార్‌సీపీలో పది కుటుంబాలు చేరిక

కుందుర్పి: మండలంలోని అప్పిలేపల్లికి చెందిన పది కుటుంబాలు అభ్యర్థి తలారి రంగయ్య, పార్టీ నేత ఉమా సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. పూజారి తిమ్మరాజు, వన్నూర్‌స్వామి, తిమ్మయ్య, కొల్లప్ప, తిప్పయ్య, మోహన్, రామాంజి, మారుతీ, కురుబ రాజశేఖర్ తదితరులు సర్పంచ్ అతావుల్లా, ఉప సర్పంచ్ రవి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

కళ్యాణదుర్గం: మున్సిపాలిటీలోని దొడగట్టకు చెందిన టీడీపీ కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలోకి చేరారు. మంగళవారం స్థానిక ఉమా క్యాంప్ కార్యాలయంలో పార్టీ నేత మాదినేని ఉమామహేశ్వర నాయుడులు సమక్షంలో దొడగట్టకు చెందిన సుమారు 33 కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. పార్టీ నాయకులు దొడగట్ట నారాయణ, సూరి, సత్తి, మురళితో పాటు పలువురు పాల్గొన్నారు. గూబనపల్లికి చెందిన కొంగర ఆంజనేయులు, కొత్తూరు పెద్దింటి సిరివాళప్ప టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు.

సామాన్యులకు రాజకీయ ప్రాధాన్యత

కళ్యాణదుర్గం రూరల్: సామాన్యులకు కూడా రాజకీయ ప్రాధాన్యత ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుంది అని వైఎస్సార్‌సీపీ నేత ఉమామహేశ్వరనాయుడు అన్నారు. మంగళవారం స్థానిక ఉమా క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి కాకర్ల నాగేశ్వరావ్‌నాయుడు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ జయచంద్రనాయుడు హాజరయ్యారు. ఉమా మాట్లాడుతూ నియోజకవర్గంలో డబ్బున్న బడా కాంట్రాక్టర్‌కు, రాజకీయంలో మచ్చలేని నేత తలారి రంగయ్యకు మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవి అన్నారు. డబ్బున్న వారికి మాత్రమే టీడీపీ ఎమ్మెల్యే టికెట్ ఇస్తారని, వైఎస్సార్‌సీపీలో ప్రజాదరణ ఉన్న వారికే ఎమ్మెల్యే టికెట్ ఇస్తారన్నారు. చంద్రబాబు కల్లిబొల్లి మాటలు వినేవారు ఎవరూలేరన్నారు.

నేడు నామినేషన్‌కు తరలిరండి : ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య నామినేషన్‌కు కంబదూరు, బ్రహ్మసముద్రం, శెట్టూరు, కుందిర్పి, కళ్యాణదుర్గం మండలాల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ కుటుంబ సభ్యులు, శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఉమా పిలుపునిచ్చారు. దొడగట్ట నారాయణ, తలారి సత్తి, గోళ్ల మోహన్ రెడ్డి, కొల్లాపురి, ఓబయ్య, పాల్గొన్నారు.

కుందుర్పి: మండలంలోని బండమీదపల్లి ఆంజనేయ స్వామిని తలారి రంగయ్య సతీమణి తలారి ఉష, కుందుర్పి సర్పంచ్ మారుతేశ్వరి, నాయకులు మంగళవారం దర్శించుకున్నారు.






పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మాదినేని ఉమా

వైభవంగా జంబుకేశ్వరస్వామి రథోత్సవం



జంబుకేశ్వరుడి రథాన్ని లాగుతున్న దృశ్యం



ఛాయాపురంలో సుంకులమ్మ దేవి రథోత్సవం



ఎర్రగుడి కొట్టాలలో ప్రభను లాగుతున్న భక్తులు

రాయదుర్గంటౌన్: పట్టణంలోని కోటలో వెలసిన స్వయంభూ జంబుకేశ్వరస్వామి బ్రహ్మరథోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి అర్చకులు, బ్రాహ్మణ సంఘం, దేవదాయశాఖ ఈఓ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 11 గంటలకు మడుగుతేరు లాగారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు వినాయక సర్కిల్ నుంచి బళ్లారి రోడ్డు బొడ్డురాయి వరకు బ్రహ్మ రథోత్సవం నిర్వహించారు.

వైభవంగా జంబులింగేశ్వస్వామి రథోత్సవం

విడపనకల్లు: మండలంలోని హావళిగిలో మంగళవారం రథోత్సవం వైభవంగా జరిగింది. పాల్తూరు, హావళిగి, విడపనకల్లు, చీకలగురికి, ఉండబండ, ఉరవకొండ, కర్ణాటకలోని రూపనగుడి, శంకరబండ, బళ్లారి నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. జంబులింగేశ్వర స్వామికి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి,జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, ఎంపీటీసీ కురుబ కళావతి, రాజమ్మ, సర్పంచు గీతమ్మ, నాయకులు ఎస్‌సీ ఎస్ నరేంద్రరెడ్డి, వడ్డే మడకశి, రఘురాం, బసాపురం ఆంజనేయులు పూజలు చేశారు.

వైభవం...సంగమేశ్వరుడి కల్యాణోత్సవం

బొమ్మనహాళ్: మండలంలోని శింగానహళ్లి సంగమేశ్వరుడి కల్యాణోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. మండలంలోని వేదావతి నది ఒడ్డున వెలసిన సంగమేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా ఉదయం 9 గంటలకు సంగమేశ్వరస్వామి విగ్రహాలను శింగానహళ్లి నుంచి ఊరేగింపుగా సంగమేశ్వరాలయానికి తీసుకొచ్చారు. అనంతరం సంగప్ప, సంగమ్మ కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

వజ్రకరూరు: మండలంలోని ఛాయాపురంలో మంగళవారం సాయంత్రం సుంకులమ్మదేవి రథోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం మధ్యాహ్నం మడుగు తేరు ఘనంగా జరిగింది.

భక్తిశ్రద్ధలతో తిమ్మదాసులస్వామి ఆరాధన

బొమ్మనహాళ్: మండలంలోని ఎర్రగుడి కొట్టాలలో గురుసిద్ధప్పస్వామి పీఠం తిమ్మదాసుస్వాముల వార్షిక ఆరాధన ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తిమ్మదాసుల పీఠాధిపతి గురుమహాలింగస్వామి ఆధ్వర్యంలో ఆరాధనోత్సవం నిర్వహించారు.

ఘనంగా హనుమజ్జయంతి వేడుకలు

ఉరవకొండ: మండల వ్యాప్తంగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పట్టణంలోని వీరాంజనేయస్వామి, పార్కు ఆంజనేయ స్వామి, పాతపేట ఆంజనేయస్వామికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు తరలివచ్చి పూజలు చేశారు.

వలంటీర్ల రాజీనామా

కణేకల్లు: మండలంలోని ఎస్.హనుమాపురానికి చెందిన 9 మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. సి.తిమ్మప్ప, కె.లాలుమోహన్, టీ.ఆంజనేయులు, బి.వినోద్‌కుమార్, సిద్ధ, ఎం.ప్రసాద్, ఎం.దుర్గన్న, ఎం.నాగరాజు, లాలుస్వామి ఎంపీడీఓ కార్యాలయానికొచ్చి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు.


కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని ఈస్ట్ కోడిపల్లిలోని సచివాలయ పరిధిలోని 11 మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలో పది మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. గ్రామానికి చెందిన కొట్టె చందన, అచ్చనాల వెంకటేష్, గిన్నె వినోద్, పగడాల భూలక్ష్మి, షహనాజ్ బేగమ్, దాదాఖలంధర్, నరసింహులు, నీలకంఠారెడ్డి, పైయింటి అయ్యప్ప, వన్నూరుస్వామి రాజీనామా లేఖలు ఎంపీడీఓ విజయలలితకు అందించారు.

యువకుడికి తీవ్ర గాయాలు

విడపనకల్లు: విడపనకల్లు, కరముక్కల గ్రామాలకు వెళ్లే రహదారిలో కంప్లి గణేష్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం రాత్రి కరకముక్కలకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అదుపుతప్పి కిందపడ్డాడు. దీంతో తల తీవ్రంగా గాయమైంది.

విశ్వేశ్వరరెడ్డి తరఫున నామినేషన్ దాఖలు



ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి తరఫున నామినేషన్ వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రంగయ్య తరఫున నామినేషన్ దాఖలు చేస్తున్న దృశ్యం

ఉరవకొండ: నామినేషన్ల స్వీకరణలో భాగంగా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డితో పాటు యువజన విభాగం నాయకులు వై.ప్రణయ్‌రెడ్డి తరఫున వేర్వేరుగా నామినేషన్లు దాఖలు చేశారు. మంగళవారం పార్టీ నాయకులు అశోక్, ఎంపీపీ నరసింహులు, ఎంసీ నాగభూషణం, వల్లీషేక్షావలి, అడ్వొకేట్‌లు రిటర్నింగ్ అధికారి కేతన్‌గార్గ్‌కు అందించారు. దీంతో పాటు విడపనకల్లు మండలం ఎస్.తిమ్మాపురానికి చెందిన జైభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి వై.రామాంజనేయులు, కూడేరు మండలం ముద్దాలపురానికి చెందిన బహుజన్ సమాజ్‌వాది పార్టీ అభ్యర్థి అంకే తిప్పేస్వామి, కూడేరు మండలం జయపురానికి చెందిన ఆలిండియా కిసాన్ జనతాపార్టీ అభ్యర్థిగా కురుబ చిన్నిక్క, వజ్రకరూరుకు చెందిన మొలకబాల రామాంజనేయులు , మోహన్‌దాస్ స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లను రిటర్నింగ్ అధికారికి అందించారు.

ఆరు నామినేషన్లు దాఖలు

కళ్యాణదుర్గం: సాధారణ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి రంగయ్య తరఫున రెండో సెట్‌ను పార్టీ నాయకులు దాఖలు చేశారు. స్థానిక ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ డాక్టర్ రాణి సుస్మితకు అందజేశారు. పార్టీ తరఫున న్యాయవాది హనుమంతరెడ్డి, ఎర్రిస్వామి, నాయకులు అఫ్జల్, ఎంఎస్ హనుమంతరాయుడు నామినేషన్‌ను అందజేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా కళ్యాణదుర్గానికి చెందిన మీనుగ అశోక్, పార్వతీనగర్‌కు చెందిన ఈగిటి రమేష్, కమ్మాన్‌చెట్ల వీధికి చెందిన టి.విశ్వనాథ్, శెట్టూరు మండలం బసంపల్లికి చెందిన గంగురి సురేష్, జై భారత్ నేషనల్ పార్టీ తరఫున శెట్టూరు మండలం రంగయ్యపాలెంకు చెందిన పెద్ద మందయ్య నామినేషన్లను దాఖలు చేశారు. ఇన్‌ఛార్జ్ డీఎస్పీ నరసింగప్ప పోలీసు బందోబస్తు చేపట్టారు.